వినోద్‌కుమార్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

మధురానగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, మే 3 : మధురానగర్ చౌరస్తాలో శనివారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ రోడ్ షోను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మధురానగర్ చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్‌ను అభివృద్ధి చేసే బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపుకోసం కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ శ్రీరాం మధుకర్, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, ఎంపీటీసీ ద్యావ మధుసూదన్‌రెడ్డి, నాయకులు మహేశుని ఈశ్వరయ్య, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, ఆకుల మధుసూదన్, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, రామిడి సురేందర్, వడ్లూరి ఆదిమల్లు, జోగు లక్ష్మీరాజం, పంజాల ఆంజనేయులు, నాగారపు సత్యనారాయణ, లింగాల దుర్గయ్య, దోమకొండ మల్లయ్య, గంగాధర కుమార్, సముద్రాల అజయ్, రేగుల తిరుపతి, చిలుముల సుధాకర్, గంగాధర మోహన్, గంగాధర్ వేణు, గంగాధర నగేశ్, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజ్ఞ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కమాన్‌చౌరస్తా, మే 3 : వికాసతరంగిణి, జెట్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ప్రజ్ఞ వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం సప్తగిరికాలనీ కోదండ రామాలయంలో ప్రారంభమైంది. శిబిరాన్ని దుర్గేడ్ గాంధీ పేపర్ మార్ట్ అధినేత జోగినపల్లి రఘునందన్‌రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చిన్నారులు నైతిక విలువలను పెంపొందించే ఈ శిక్షణను వినియోగించుకొని, అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు. తొలి రోజు శిబిరంలో 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు కే గౌతమ రావు తెలిపారు. ఇక్కడ జీ రాజిరెడ్డి, శ్రీదేవి, శారద, వాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

NOTICE

The Marriage between Maddela Vijay Roy & Bitla Swarna Latha has been Nullified & Void on 12-03-2024 in District Family Court (VI) of Kukatpally, Hyd, Telangana, Case No: FCOP 660/2021.

Cell: 9491568486

నమస్తే తెలంగాణ CLASSIFIED

NAME CHANGE

★**Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy,** H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as **Mutyala Sree Saketh reddy S/o. Mutyala Sripal Reddy.**

NTK-311452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

91827 77194



హుజూరాబాద్‌టౌన్: 7వ వార్డులో ఓటు అడుగుతున్న బీఆర్ఎస్‌వై, బీఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు

అభివృద్ధిని వివరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ

గంగాధర: కురిక్యాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు



మానకొండూర్: ప్రచారం చేస్తున్న రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, తదితరులు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం

హుజూరాబాద్‌టౌన్/ రూరల్/ జమ్మికుంట/వీణవంక/ గంగాధర/ గన్నేరువరం/ శంకరపట్నం/ కరీంనగర్ రూరల్/ మానకొండూర్, మే 3: జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. హుజూరాబాద్ పట్టణంలో పలు వార్డుల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్‌వై నియోజకవర్గ కార్యదర్శి కొలిపాక అజయ్, 7వ వార్డులో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నవీన్, నాయకులు రామగిరి కృష్ణ, అందె రాజయ్య, చారి, అంబాల కన్నయ్య, మొలుగూరి తిరుపతి, మహేశ్, గాలిపెల్లి సాయిచరణ్, మడెక్ల నితీశ్, 5వ వార్డులో కౌన్సిలర్ అపరాజ ముత్యం రాజు, 23వ వార్డులో కౌన్సిలర్ మొలుగు సృజనాపూర్ణచందర్, 27వ వార్డులో కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇక్కడ హుజూరాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోల్సాని రామారావు, ఎంపీటీసీ మన్యాల రాధమ్మ, నాయకులు వెంకట్రావు, జనగం రాజు, లింగారెడ్డి, రవీందర్ రావు, నవీన్ ఉన్నారు. జమ్మికుంట పట్టణంలోని 4, 5, 7, 8, 9, 16, 17, 22, 24, 25, 27, 30 వార్డుల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు టంగుటూరు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా, ఆయా వార్డుల అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు మంద రాజేశ్, ముద్రగడ నవీన్, వీరన్న, మధుసూదన్‌రెడ్డి, రాజేశ్, ఎండీ సలీమ్, మల్లికార్జున్, రమేశ్, ఫీస, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు. వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ వనమాల-సాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలకిషన్‌రావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పర్లపెల్లి రమేశ్, నర్సయ్య, మోరె సారయ్య, ముత్తయ్య, కోమల్‌రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేశారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గన్నేరువరం మండలం పారువెల్ల, మాదాపూర్, గుండ్లపల్లి గ్రామాల్లో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఆంజనేయులు, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు గుడెల్లి తిరుపతి, చింతల రవి, పంబాలి ఎల్లయ్య, లక్ష్మణ్, సంతోష్, కనకయ్య, రాజయ్య, వడల నరేందర్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం చేశారు. మానకొండూర్ రూరల్, మే 3: మానకొండూర్ మండలం పచ్చునూర్, మానకొండూర్, వెలిచాల, మంకమ్మతోట, మాదాపూర్, గుండ్లపల్లి, పారువెల్ల, నిజాంపల్లి, ముంజంపల్లి, రామచంద్రపల్లి, దేవంపల్లి, గట్టుదుద్దెనపల్లి, చెంజర్ల, ఎలబోతారం, మొగిలిపాలెం, మొగ్ధుంపూర్, ఖాదీర్‌పేట, చామనపల్లి, ఫకీర్‌పేట, ధర్మారం, తడికల్, కరీంపేట్ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్, సర్పంచుల ఫోరం మాజీ చైర్మన్ పల్లె సంజీవరెడ్డి, గద్దపాక మాజీ సర్పంచులు గోపు విజయ్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. కరీంనగర్ మండలం ఫకీర్‌పేట, చామనపల్లి గ్రామాల్లో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఫకీర్‌పేటలో మాజీ సర్పంచ్ కటకం నందు, మొగ్ధుంపూర్‌లో ఎంపీటీసీ దామరపల్లి పుష్పా అంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కందుల రమేశ్ గౌడ్, మాజీ సర్పంచ్ జక్కుం నర్సయ్య పాల్గొన్నారు. చెర్లభూత్కూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి ప్రచారం నిర్వహించారు. నగునూర్‌లో పోలింగ్ బూత్‌ల వారీగా కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీధర్, సాయిల వినయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ వరి భద్రయ్య ప్రచారం నిర్వహించారు. దుర్శేడ్‌లో మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, రాజ్‌కమల్, కుమార్, శ్రీరామోజ్ తిరుపతి, నేరెళ్ల శ్రీనివాస్, మహేశ్ ప్రచారంలో పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, నియోజకవర్గ కన్వీనర్ గుర్రం కిరణ్‌గౌడ్, నాయకులు దండబోయిన శేఖర్, కొత్తకొండ నాగరాజు, పిట్టల మధు, గంజి శ్రీనివాస్, పిండి సందీప్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరికల లొల్లి

- ఎంపీ అభ్యర్థి సమక్షంలో పార్టీలో చేరిన మాజీ సర్పంచ్
- తమకు సంబంధం లేదంటూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రెస్‌నోట్ రిలీజ్

మేడి అంజయ్యను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు

తిమ్మాపూర్, మే 3: కాంగ్రెస్ పార్టీలో చేరికల లొల్లి కొనసాగుతున్నది. నియోజకవర్గ పరిధిలో పార్టీలోకి వద్దంటున్న నాయకులను ఎంపీ అభ్యర్థి చేర్చుకోగా.. ఆ చేరిన నాయకుడికి పార్టీతో సంబంధం లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే.. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య గతంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్‌గా కొనసాగారు. ప్రస్తుత ఎమ్మెల్యే, అప్పటి నియోజకవర్గ ఇన్‌చార్జి కవంపల్లి సత్యనారాయణతో పాసగక పార్టీని వీడి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి మొన్నటి వరకు కొనసాగారు. అయితే గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు బీఆర్ఎస్‌లో ఉంటే అడ్డుకున్నారనే ఉద్దేశంతో ఇటీవల కాంగ్రెస్‌లో చేరేందుకు యత్నించారు. అయితే స్థానిక నాయకత్వం ఆయనను పార్టీలోకి రాకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో అంజయ్య శుక్రవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన పార్టీలో చేరిన కొద్ది నిమిషాల్లోనే.. 'అంజయ్యను పార్టీ క్రమశిక్షణ చర్యల కింద ఇదివరకే సస్పెండ్ చేశాం.. ఈ విషయం ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు తెలియక పార్టీలోకి ఆహ్వానించిండు.. అంజయ్యకు ఎవరైనా సహకరిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తాం'.. అంటూ మానకొండూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్ ఒక ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. దీంతో స్థానిక నాయకులు లోక్‌సభ ఎన్నికల ముందు అంతర్గత గొడవలు ఏంటని ఆందోళన చెందుతున్నారు.

కాంగ్రెస్‌లో గుర్తింపు లేదు

- ఎమ్మెల్యే కవ్వంపల్లి తీరు నచ్చకనే పార్టీ వీడుతున్నా
- మానకొండూర్ వైస్ ఎంపీపీ గోపు మధుసూదన్‌రెడ్డి

మానకొండూర్ రూరల్, మే 3 : ''కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేదు.. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీరు నచ్చకనే పార్టీ వీడుతున్నా'' అని మానకొండూర్ వైస్ ఎంపీపీ గోపు మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన మానకొండూర్ మండలంలోని పచ్చునూర్‌కు చెందిన చెందిన మధుసూదన్‌రెడ్డి శుక్రవారం బీజేపీలో చేరగా, మండలంలో కాంగ్రెస్ పార్టీతో పాటు ఎమ్మెల్యేకు భారీ షాక్ తగిలింది. ఈయనతో పాటు మరి కొంత మంది చేరారు. పార్టీలో సరైన గుర్తింపు ఉండడం లేదని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.

వైస్ ఎంపీపీకి పరామర్శ

బేతి రాజిరెడ్డిని పరామర్శిస్తున్న వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే

చిగురుమామిడి, మే 3: వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి తండ్రి సంజీవరెడ్డి గురువారం మృతిచెందగా, శుక్రవారం వారి కుటుంబాన్ని సీతారాంపూర్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పరామర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంజీవరెడ్డి హెడ్మాస్టర్‌గా ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన మృతి తీరని లోటన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, గ్రామాధ్యక్షుడు శ్యామకూర సంపత్ రెడ్డి, నాయకుడు ముస్కుల కృష్ణారెడ్డి తదితరులున్నారు.



ఉప్పరమల్యాలలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ మాధవి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

గంగాధర, మే 3 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి పేర్కొన్నారు. మండలంలోని గర్శకుర్తి, ఉప్పరమల్యాల, తాడిజెర్రి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలను కలిసి మాట్లాడారు. వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని వివరించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ శ్రీరాం మధుకర్, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, ఎంపీటీసీలు ద్యావ మధుసూదన్‌రెడ్డి, తడిగొప్పుల రజితా రమేశ్, నాయకులు మహేశుని ఈశ్వరయ్య, కల్వకోట సవితాదేవి, అలువాల తిరుపతి, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, రామిడి సురేందర్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, ఆకుల మధుసూదన్, లింగాల దుర్గయ్య, దోమకొండ మల్లయ్య, సముద్రాల అజయ్, సముద్రాల ఓంకార్, దూస అనిల్, కార్యకర్తలు ఉన్నారు.

వినోద్‌కుమార్‌ను గెలిపించాలి

సైదాపూర్, మే 3: సైదాపూర్ మండలంలోని ఎక్లాస్‌పూర్, సోమారం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఆయన కోడలు డాక్టర్ హర్షిణి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సారబుద్ద ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకట రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్ముల రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పైడిమల్ల సుశీలా తిరుపతిగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



ఎక్లాస్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ కోడలు హర్షిణి

5న 'నీట్'

తిమ్మాపూర్, మే 3: ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ వైద్య విద్యలో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించనున్న నీట్ పరీక్ష ఆదివారం జరుగనున్నట్లు సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లలితా కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయగా 3,540 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య, వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలు, కరీంనగర్‌లోని వివేకానంద పాఠశాల, డిగ్రీ పీజీ కళాశాల, ఉమెన్స్ కళాశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్ష మధ్యాహ్నం 2నుంచి 5.20వరకు జరుగుతుందన్నారు. ఉదయం 11 నుంచి కేంద్రంలోకి అనుమతిస్తామని, అడ్మిట్ కార్డులోని నిబంధనల ప్రకారం నడుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు తప్పనిసరి అని చెప్పారు.

ఎన్నికల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు అమిత్‌కటారియా

- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

కలెక్టరేట్, మే 3: కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై మైక్రో అబ్జర్వర్లకు అవగాహన అత్యావశ్యకమని, ఎన్నికల్లో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి సూచించారు. నగరంలోని జడ్పీ సమావేశమందిరంలో శుక్రవారం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, పోలింగ్ ప్రారంభం నుంచి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరేవరకు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. శిక్షణలో పాల్గొన్న సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో మైక్రోఅబ్జర్వర్లు అత్యుత్తమంగా పనిచేయాలన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు మైక్రోఅబ్జర్వర్ల విధులపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీధర్, ఎల్డీఎం ఆంజనేయులు, ఈవీఎం ఎస్ నోడల్ అధికారి కిరణ్ ప్రకాశ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్

కలెక్టరేట్, మే 3 : కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా పర్యవేక్షణలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసింది. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూర్, చొప్పదండి, సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, పూజారి గౌతమి, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు, పలు పార్టీల నాయకులు మడుపు మోహన్, కొమురయ్య, బండ రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

హోం, పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

కలెక్టరేట్, మే 3: వృద్ధులు, దివ్యాంగులు, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి హోం, పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి జిల్లాలో మొదలైంది. వృద్ధులు, దివ్యాంగుల కోసం వారి ఇంటి వద్దనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి ఓటు వేసే అవకాశాన్ని జిల్లా ఎన్నికల అధికారులు కల్పించారు. అలాగే, ఉద్యోగుల కోసం నగరంలోని సెయింట్ అల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేయగా, నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈప్రక్రియను డీఈవో పమేలా సత్పతితో పాటు సాధారణ ఎన్నికల పరిశీలకుడు అమిత్ కటారియా పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్, ఆర్డీవో కె.మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే విజయం మీదే

- కలెక్టర్ పమేలా సత్పతి
- పదో తరగతి ఫెయిలైన విద్యార్థులకు ఓరియంటేషన్

కమాన్‌చౌరస్తా, మే 3 : పదో తరగతిలో ఫెయిల్ అయ్యామని నిరాశ, నిస్పృహకు లోనవద్దని, 30 రోజులు కష్టపడి చదివితే తప్పకుండా పాస్ అవుతారని కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. కరీంనగర్ జడ్పీ క్వార్టర్లలోని పంచాయతీ రాజ్ రిసోర్స్ సెంటర్‌లో శుక్రవారం పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ఫెయిల్ అయిన 421 మంది విద్యార్థులు అందరూ తప్పకుండా పాస్ అవుతారనే విశ్వాసం తనకు ఉన్నదన్నారు. తాను కూడా చిన్నప్పటి నుంచి కష్టపడి బాగా చదివి ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. మూడు నాలుగేళ్ల నుంచి ఫెయిల్ అయిన విద్యార్థులు 95 మందిలో 72 మంది పాస్ కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పరీక్షల భయంతో విద్యార్థిని ఆత్మహత్య

తిమ్మాపూర్, మే 3: పరీక్షలు అంటే భయంతో విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రామకృష్ణ కాలనీ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గ్రామానికి చెందిన మాస శివప్రియ(20) రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో డీ ఫార్మసీ సెకండియర్ చదువుతున్నది. పరీక్షలు వస్తున్నాయంటే తల్లిదండ్రుల వద్ద నిత్యం ఆందోళన చెందేది. ఈ క్రమంలో గురువారం ఒక పరీక్ష రాసిన ఆమె శుక్రవారం మరో పరీక్ష ఉండగా తెల్లవారుజామున హాస్టల్ రెండో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. స్థానికులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించి దవాఖానకు తరలించారు. తీవ్ర గాయాలైన ఆమె కరీంనగర్‌లోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. విద్యార్థిని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చేరాలు తెలిపారు.

ప్రజ్ఞాభారతి చర్చా గోష్ఠిని విజయవంతం చేయాలి

విద్యానగర్, మే 3 : ప్రజ్ఞా భారతి ఆధ్వర్యంలో ఈనెల 4న సాయంత్రం 6 గంటలకు కరీంనగర్‌లో 'భారతదేశంలో ఉన్న సవాళ్లు-వాటిని ఎలా అధిగమించాలి' అంశంపై నిర్వహిస్తున్న చర్చాగోష్ఠిలో మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రజ్ఞాభారతి చైర్మన్ డాక్టర్ రాజభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజ్ఞాభారతి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి నగేశ్ రెడ్డి, జే సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, మురళి, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిరిసేడు చెక్ పోస్టు వద్ద రూ.5లక్షలు పట్టివేత

ఇల్లందకుంట, మే 3: ఎన్నికల సందర్భంగా ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 5లక్షలను సిరిసేడు చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నామని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ శుక్రవారం తెలిపారు. వరంగల్ జిల్లా కమలాపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన